మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

వాహనదారులు డిస్కౌంట్ చలాన్ల
అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ

ఆర్టీసి బస్సులు, తోపుడు బండ్లపై 90 రాయితీ, ద్విచక్ర వాహనాలు త్రిచక్ర వాహనాలపై 80 శాతం రాయితీ

లారీలు, ఇతర భారీ వాహనాలపై 60 శాతం డిస్కౌంట్

ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : ఫిబ్రవరి 15వ తేదీ వరకు చలాన్ల డిస్కౌంట్ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఫిబ్రవరి 15వ తేదీ తర్వాత ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే చలాన్స్ పెండింగ్‌లో ఉంటే వెంటనే కట్టించడం లేదా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పెండింగ్ చలాన్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు పెండింగ్ చలాన్‌లపై అవగాహన కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మోటార్ వాహనాల నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలని తనిఖీ సమయంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్నప్పుడు పట్టుబడితే ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే పెండింగ్‌లో ఉన్న చలాన్లను వెంటనే దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రాలలో చెల్లించాలని, తనిఖీల సమయంలో వాహనదారులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ తెలిపారు.

విద్యుత్ సరఫరా విధి విధానాలపై ఆరా...

- కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా: ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

జల విద్యుత్ సౌరంగాన్ని బీహార్ ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలిస్తున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట,ఫిబ్రవరి07 ప్రభాతవార్త: శ్రీశైలం ఎడ మగట్టు జల విద్యుత్ కేంద్రంలో సరఫరా అవుతున్న విద్యుత్ విధి విధానాలపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులతో ఆరా తీశారు. బుధవారం కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం మల్లిఖార్జునస్వామిని బీహార్ ఎమ్మెల్యేలతో కలిసి దర్శించుకొని తిరుగు ప్రయాణంలో శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జల విద్యుత్ కేంద్రంలో కేంద్రం కాంట్రాక్ట్ ఉద్యోగులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జల విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ కార్మికులు జాగ్రత్తలు పాటించి పనులు చేయాలని, ఆపద వస్తే ఆదుకునేందుకు మేమున్నామని ఆయన భరోసా కల్పించారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు..

గోపాలపేట.2.38 లక్షలు, రేవల్లి మండలానికి 1.31 లక్షలు

గోపాలపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోపాలపేట,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: పల్లెల్లో అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం గర్వించదగ్గ విషయమని రెండు మండలాల కాంగ్రెస్ ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి అన్నారు. బుధవారం గోపాలపేట మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొద్ది రోజుల్లోనే చిన్న మండలానికి అభివృద్ధి పనుల కోసం 3.69 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి పంచాయతీరాజ్ శాఖ మంత్రి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గోపాలపేట మండలంలోని అభివృద్ధి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు 2.38 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రేవల్లి మండలంలోని పలు గ్రామాల లో సీసీ రోడ్డు నిర్మాణాలకు 1.31 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ సిసి రోడ్లు పలు కాలాలు ఉండేలా నాణ్యవంతంగా పనులు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ సత్య శిలారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు రవణాధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు నాగేశేషి మాజీ ఎంపిటిసి శేఖర్ నాయకులు బాలయ్య యాదగిరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

జనరల్ బాడీ సమావేశాలకు ప్రతి ఒక్క అధికారి
హాజరు కావాలి:ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: మండల సర్వసభ్య సమావేశాలకు ఆయా శాఖల ప్రతి ఒక్క అధికారి ఖచ్చితంగా హాజరు కావాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ నిర్మల అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను చెప్పుకోవడానికే సర్వసభ్య సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, అలాంటి సమావేశాలకు ఆయా శాఖల అధికారులు రాకపోతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ఆర్‌ఆండ్‌బీ, ఎక్సైజ్ శాఖ నుంచి ఏ ఒక్క అధికారి హాజరు కాకపోవడంతో వారికి నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓను ఆదేశాలు ఇచ్చారు. తిరిగి నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్క శాఖ నుంచి ఉన్నతాధికారులు హాజరు కావాలని, లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతకు ముందు కుమ్మెర గ్రామంలో విద్యుత్ స్తంభాల వైర్లు క్రిందకు వేలాడుతున్నాయని, అట్టి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి సభ దృష్టికి తీసుకొని వచ్చారు. తూడుకుర్తి గ్రామంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎక్కువ కావడంతో గ్రామానికి నీళ్లు సరిపోవడం లేదని, అదనంగా మరోక ట్యాంక్‌ను నిర్మించాలని ఎంపీటీసీ రాజుయాదవ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత శాఖల వారికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆయా శాఖల అధికారులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీశైలం, ఎంపీడీఓ కోటేశ్వర్, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ కృషి అభినందనీయం..

ఎమ్మెల్యేలు డా.చిట్టెం పర్ణికరెడ్డి, వాకిటి శ్రీహరి

విద్యామాస పత్రిక విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, విద్యా ప్రగతి స్ఫూర్తిదాయక కథనాల మాసపత్రిక నిలువురాళ్లు ప్రతిని ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, డా. చిట్టెం పర్ణికరెడ్డి, జిల్లా ఎఎంఓ విద్యాసాగర్, ఎస్ఓలు నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు సిఎంఓ రాజేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తాను ఎల్లప్పుడు ముందుంటానని, చిన్నారులతో మాట్లాడడం ఉపాధ్యాయులను ప్రోత్సహించేలా వారి ఉత్తమ పద్ధతులను జిల్లా అంతటా తెలియజేసే పత్రికను తీసుకువచ్చిన విద్యాశాఖను అభినందించారు. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యకు తన నిధులలో 35 శాతం కేటాయిస్తానని, స్థానిక ముడుమాల్ నిలువురాళ్ల ఖ్యాతిని అందరికి తెలియజేసేలా మౌ లిక సదుపాయాను కల్పిస్తానని విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడు సహాయం అంది స్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి మనజిల్లా నుండి విద్యమాస పత్రిక వెలువడ డం అభినందనీయమన్నారు. అదేవిధంగ మాసపత్రిక రచనకు కృషి చేసిన డిఆర్పీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సిఎంఓ రాజేంద్రకుమార్, ఎస్ఓలు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ నరెందర్, రాఘ వేంద్ర, శ్రీనివాస్, శ్రీకాంత్, భాస్కర్‌రెడ్డి, అపర్ణలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని వాహనాల వేలం: అదనపు ఎస్పీ

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : మక్తల్ పోలీస్ శాఖ తనిఖీలలో పట్టుబడ్డ, వదిలివేయబడిన, దొరికన వాహనాలను ఎవరు తీసుకొనిపోనందున వాటిని ఈనెల 23వ తేదీన మక్తల్ పోలీస్ స్టేషన్‌లో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పోలీస్‌శాఖ ఆధీనంలో 16 వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఒకటాటాసి, 15ద్విచక్ర వాహనాలు మొత్తం 16వాహనాలు ఉన్నట్లు వివరించారు. ఇందులో ఎవరివైనా వాహనాలు ఉంటే ఆవాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నంబర్, ఇంజన్ నంబర్, చాసిన్ నంబర్ ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు తీసుకొని నేరుగా ఆర్‌ఎస్ఐ శివశంకర్ (ఎంటిఓ) డిఎఆర్ నారాయణపేట (సెల్ 87126 70390)ని సంప్రదించాలని అన్నారు. ఈ వాహనాలను ఎవరు స్వీకరించని పక్షంలో వాటిని ఈనెల 23వ తేదీలోగా చట్టప్రకారం బహిరంగ వేలం వేయబడుతుందని అదనపు ఎస్పీ తెలిపారు.

కృష్ణానీటిని ఏపీకి
కట్టబెట్టింది కేసీఆరే..!

ప్రాజెక్టుల పేరుమీద ప్రజల సంపదను దోచారు

డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి07 ప్రభాతవార్త: ప్రాజెక్టు పేరుమీద గత కెసిఆర్ ప్రభుత్వం ప్రజల సంపదను దోపిడి చేసిందని డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కృష్ణానది పరివాహక ప్రాంతం 68 శాతం ఉంటే, ఎపిలో 32 శాతం ఉందని, కాని కృష్ణానది నీటి కేటాయింపులో కేవలం తెలంగాణకు 299 టిఎంసిల నీళ్లకే కెసిఆర్ ఒప్పుకున్నారని విమర్శించారు. ఎపి ప్రభుత్వం కృష్ణా నీళ్లను అక్రమంగా దోచుకెళుతున్నా పట్టించుకోలేదన్నారు. 16వ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ప్రాజెక్టును తీసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవని తీర్మానం చేసింది మీరేకదా అని ప్రశ్నించారు. మిషన్ భగీరథలో రూ. 7 వేల కోట్లు అవినీతి జరిగిందని విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చుచేసి 27 ఎకరాలకు కూడా నీళ్లు పారించలేదని ఆరోపించారు. కెసిఆర్ చేసిన దోపిడిని తెలంగాణ ప్రజలకు తెలుసని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు. టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి 50 రోజుల్లోనే కొడంగల్, నారాయణపేట పథకానికి శ్రీకారం చుట్టారని, వారం రోజుల్లో అధికారిక అనుమతులు వచ్చే అవకాశం ఉందన్నారు. మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడుతుండడం సరికాదన్నారు. కాంగ్రెస్ జిల్లాను నిర్లక్ష్యం చేసిందని ఆరోపిస్తున్నారని, జూరాల కల్వకుర్తి, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా, రిజర్వాయర్లను కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద 20వేల ఆయకట్టుకు నీళ్లు పారేలా దేవరకద్ర ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు సాయిబాబా, రాములుయాదవ్ పాల్గొన్నారు.

స్థానికులకే
ఎంపి టికెట్ ఇవ్వాలి..

మహబూబ్‌నగర్ అభివృద్ధి ఫోరం ఛైర్మన్ మున్నూరు రవి

మాట్లాడుతున్న మున్నూరు రవి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ స్థానికులకే ఇవ్వాలని తద్వారా పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని మహబూబ్‌నగర్ డెవలప్‌మెంట్ ఫోరం ఛైర్మన్ మున్నూరు రవి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు ఇప్పటివరకు 17సార్లు ఎంపికి లోక్‌సభ ఎన్నికలు జరిగాయని కాని 15సార్లు స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఎంపిలుగా కొనసాగడం వల్ల పాలమూరు అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎవరికి టికెట్ ఇచ్చిన స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని, ఇక్కడి వషయాలపై పూర్తి పట్టు ఉంటుందని తద్వారా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఒక విజన్ ఉన్న వారికి 100 శాతం స్థానికత ఉన్న వారికే అవకాశం ఇవ్వాలని వివిధ పార్టీలను డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఏ పార్టీకి అనుబంధంగా లేమని, ప్రజల అభిప్రాయం మేరకు తమ నిర్ణయాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ..

ఈవిఎంలను పరిశీలిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి, ఈవిఎంలను భద్రపరచడం బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ కోయశ్రీహర్ష మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని నారాయణపేట జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈసిఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ, ఈవిఎంలో గోడౌన్‌లో ఈవిఎం బ్యాలెట్ యూనిట్ (బియు) కంట్రోలింగ్ యూనిట్(సియు), వివిప్యాట్ యంత్రాలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ రాంచందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలి..

రైస్ మిల్ అసోసియేషన్ , రైస్ మిల్లర్లతో

సమీక్ష సమావేశం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త : వనపర్తి జిల్లా నుండి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు . బుధవారం ఉదయం ఐ .డి.ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో సి. యం . ఆర్ రైస్ సేకరణ పై అదనపు కలెక్టర్ యస్ . తిరుపతి రావు తో కలిసి రైస్ మిల్ అసోసియేషన్ , రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు వరి ధాన్యం ఇచ్చాము కాబట్టి అందుకు సరిపడా బియ్యం కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిందే అని లేని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు . ఒక్కో మిల్లు వారీగా 2021 నుండి ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం ఎంత ఎఫ్.సిలుఐ కి ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం ఎంత అనేది మిల్లువరిగా సమీక్ష నిర్వహించారు . ఇప్పటి వరకు చాలా అవకాశాలు ఇచ్చిమని ఇక ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని కుండబద్దలు కొట్టారు . ఫబ్రవరి , 29 నాటికి ఎఫ్.సి.ఐ.కి ఇవ్వాల్సిన మొత్తం బియ్యం ఇవ్వాల్సిందే అని లేని పక్షంలో రెవెన్యూ యాక్టు ప్రకారం రికవరీ చేయడం జరుగుతుందాన్నారు. ఎఫ్.సి. ఐకి బియ్యం పెండింగ్ రౌస్ మిల్లర్లు ఇప్పటికే నమ్మకాన్ని కోల్పోయారని , రబీ సీజన్‌లో వారికి ధాన్యం కూడా ఇవ్వనప్పటికి పెండిగ్ ధాన్యం ఇవ్వలేకపోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఎఫ్.సి.ఐ లో ధాన్యం దింపుకోడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అదనపు కలెక్టర్ రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని సూచించారు . ధాన్యం పెండింగ్ ఉన్న మిలర్లు ఈ 20 రోజుల్లో ఏవిధంగా బియ్యం ఇవ్వగలరో లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి వెళ్లాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి రైస్ మిల్లు రోజులో రెండు షిఫ్టులు మిల్లింగ్ చేయాలని, ఏ ఒక్క రైస్‌మిల్ ఆడించకుండా ఉండటానికి వీలు లేదని ఆదేశించారు. అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, వైస్ ప్రెసిడెంట్ పరమేశ్, రైస్ మిల్లర్లు, డిటి లు తదితరులు పాల్గొన్నారు.

బాగా చదువుకుంటేనే భవిష్యత్తు..!

మహబూబ్‌నగర్ మొదటి స్థానంలో నిలపాలి

ప్రతి పాఠశాలలో లైబ్రరీకి లక్ష రూపాయల ఫండ్

ప్రతి విద్యార్థి వార్త పత్రికలు చదవాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ మండలంలోని 8 పాఠశాలల్లో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ అందజేత

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్‌బ్యూరో,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం హన్వాడ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాయాత్రలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరి యల్‌ను విద్యార్థులకు, తల్లిదండ్రులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఆవిష్కరించి ఉప యోగాలు, వినియోగించే విధానాన్ని స్వయంగా ఎమ్మెల్యే వివరించి, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరి యల్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, కలలు కనండి వాటి సహకారం కోసం శ్రమించండి, ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చదువు లు చదవండి అని ఆయన విద్యార్థులకు పిలుపు నిచ్చారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి పేరు ప్రతిష్టలు తేవాలని, భవిష్యత్తులో మీరు ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ విద్యలో, క్రీడలో మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని, అందుకు ఉపాధ్యాయులు, డిఇఓ సరైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ అవసరమని, అందువల్ల పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు కోసం ఒక లక్ష రూపాయలు ఫండ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా వార్తా పత్రికలు చదవాలని, ప్రపంచంలో ఏమి జరుగుతుందో వార్త పత్రికలో ఉంటుందని ఎన్నో విషయాలు వార్త పత్రికలు చదవడం వల్ల తెలుస్తాయని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్‌రెడ్డిని హన్వాడ మండల పాఠశాలల తరపున ఘనంగా సన్మానించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను డిఈఓ రవిందర్, హన్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతితో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, హన్వాడ మండల ఎంపిపి బాల్‌రాజ్, మండల తహసిల్దార్ కిష్టనాయక్, ఎంపిడిఓ ధనుంజయ్‌గౌడ్, జడ్పీటిసి విజయనిర్మల, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టంకర కృష్ణయ్య, ఎంఈఓ రాజునాయక్, సెక్టోరి యల్ ఆఫీసర్లు బాలుయాదవ్, శ్రీనివాసులు, సల్లో నిపల్లి, హన్వాడ (ఉ), జడ్పీహెచ్ఎస్ కొత్తపేట, జడ్పీహెచ్ఎస్ టంకర, చిన్నదర్పల్లి ఉన్నత పాఠశాల జిహెచ్ ఎంలు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మత సామరస్యాలకు ప్రతీక జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు...

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

దర్గాలో ప్రత్యేక ఫాతిహాల్లో ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: మత సామరస్యాలకు ప్రతీకగా జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలోని హజరత్ సయ్యద్ సుల్తాన్ షా వలీ దర్గాలో కసిరెడ్డి నారాయణరెడ్డి హజరై ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. దర్గాపై దట్టీలు, పూలమాలలు సమర్పించి ఫాతిహాల్లో పాల్గొన్నారు. ఊర్సు ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దర్గాల వద్ద ఊర్సూ ఉత్సవాలు నిర్వహించడం ప్రతి ఏటా అనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఊర్సు ఉత్సవాల్లో కుల మతాలకు అతీతంగా అందరు కలిసి నిర్వహించుకోవడం శుభ సూచికమని అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాం

ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి పోటీలు

కొత్తకోట,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధన కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో సుస్థిర భవిషత్ కోసం సైన్స్ అనే అంశం పై మండల స్థాయి వివిధ విభాగాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కృష్ణయ్య,జీవశాస్త్ర ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఇందులో చిత్రలేఖనం,కవిత్వం,పాటలు,ఉపన్యాసంపై పోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. చిత్రలేఖనంలో మొదటి స్థానంలో కావ్య,ద్వితీయ స్థానంలో భావన,తృతీయ స్థానంలో అనుశ్రీ కవిత్వంలో మొదటి స్థానంలో రాజేశ్వరి,ద్వితీయ స్థానంలో సాహెల్,పాటల పోటీల్లో మొదటి స్థానంలో లాసన,ద్వితీయ స్థానంలో శ్రీవిద్య,తృతీయ స్థానంలో యస్వంతి,ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానంలో భవిష్య,ద్వితీయ స్థానంలో గౌతమి,తృతీయ స్థానంలో తరుణ్‌లు బహుమతులు సాధించినట్లు తెలిపారు. మొదటి స్థానంలో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 10వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలో పాల్గొనాలని వారు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం...

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : పట్టణంలో 10వ వార్డుకు చెందిన కావలి బాలమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యం బాగా లేక బుధవారం మృతి చెందింది. బుధవారం విషయాన్ని వార్డు కౌన్సిలర్ జయసుధ మధుగౌడ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అనంతరం మృతదేహానికు చెందిన పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బుధవారం రోజు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సమన్వకర్త లక్కాకుల సతీష్,పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్స్ సుమిత్ర యాదగిరి,లక్ష్మి రవి యాదవ్,కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్,రంజిత్,పాల రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు...

ఇటిక్యాల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త : మండల పరిధిలోని బి వెంగన్న పల్లి గ్రామానికి చెందిన ఏ ఫోన్ అనే వ్యక్తి మరణించగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బుధవారం ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మీ శ్రీనివాసులు భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుంభానికి ప్రగాఢ సంతాపం తెలిపి ఆ కుటుంబానికి 5 వేల రుపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ధర్మవరం సర్పంచ్ మధు నాయుడు, యువరాజు, ముని గౌడ్, అల్లబకాష్ , ఆదాం, అంజి. తదితరులు పరామర్శించారు.

ప్రత్యేక అధికారి,కార్యదర్శి ఘన సన్మానం..

కొత్తకోట ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : కొత్తకోట మండలం నాటవెళ్ళి గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారిగా నియమితులైనా ఎమ్మార్వో బాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ పవిత్రని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరావు బిచుపల్లి యాదవ్ శాలువా ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని దానికి అధికారులు కూడా పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరావు రాములు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చిన్న కృష్ణయ్య గౌడ్, వార్డ్ మెంబర్ రాములు, భాను ప్రకాష్, పాషా, బోయ కృష్ణయ్య, వహీద్, చాంద్‌పాషా, మన్సూర్ షర్బద్దీన్, హబీబ్, పసుపుల రమేష్, ఖాదర్, అమీర్, కోటీ, బీచుపల్లి గౌడ్ షఫీ, సోషల్ మీడియా బొందల ప్రశాంత్ రానా తదితరులు పాల్గొన్నారు.

మండలానికి ఒక కోటి 35 లక్షల నిధులు మంజూరు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్

శ్రీరంగాపురం మండలం,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఒక కోటి 35 లక్షల మంజూరు చేసిన ఎమ్మెల్యే కు మండల ప్రజలు,మండల కాంగ్రెస్ నాయకుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అందరూ కలిసి అభివృద్ధికి పాటుపడాలని,ఎమ్మెల్యే మంజూరు చేసిన నిధులతో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన అన్నారు. అదేవిధంగా మండలాన్ని ఇంకా అభివృద్ధి పనులు చేకూరుస్తామని ఆయన పేర్కొన్నారు.

సర్పంచులకు ఘన సన్మానం

కొత్తకోట,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: కొత్తకోట మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచులను శాలువాతో ఘనంగా సత్కరించి మేమేంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,సిడిసి చైర్మన్ చెన్న కేశవరెడ్డి,మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,మండల కోఆప్షన్ సభ్యులు అల్లా బాషా,మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి,సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు,ఎంపీటీసీలు శశి రెడ్డి,నరసయ్య,లక్ష్మణ్ నాయక్,వసంత,చిట్టెమ్మ మాజీ ఎంపిటిసి సంజీవులు,మార్కెట్ డైరెక్టర్ కృష్ణ గౌడ్,నాయకులు దూత మన్నెంకొండ,లాలు,శ్రీనివాస్ రెడ్డి,వినోద్ సాగర్,నెహ్రూ,సర్పంచులు వారి కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని పరిశీలించిన బిసి అభివృద్ధి అధికారి

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి వంట గదిలో విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం విద్యార్థినిలతో వ్యక్తిగత పరిశుభ్రత ప్రతిరోజు ఇస్తున్న మెనూ, చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున కాలాన్ని వృధా చేయకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థినిలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలసి ధాన్యం, యోగాలో పాల్గొన్నారు.

గడ్డివాము పూర్తిగా దగ్ధం..

రూ.25 వేలకు పైగా ఆస్థినష్టం

లింగాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయిన సంఘటన లింగాల మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతులు వెన్నచర్ల పుల్లయ్య, వెన్నచర్ల వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం తమ వ్యవసాయ పొలంలో పంటచేను కోసిన అనంతరం గడ్డిని పశువుల మేతకోసం గడ్డి, వేరుశనగ పోలు రెండు కలిపి గడ్డివాముగా పెట్టమని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పుపెట్టడంతో గడ్డివాము పూర్తిగా కాలిపోయి బూడిదైయిందని తెలిపారు. గడ్డివము, వ్యవసాయ పనిముట్లు కూడా ఆ మంటలో కాలిపోయాయని రైతులు తెలిపారు. స్థానికులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి పశుగ్రాసం, వ్యవసాయ పనిముట్లు కాలి బూడిదైందని రైతులు తెలిపారు. దాదాపుగా రూ. 25వేలకు పైగా వాటిల్లిందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరారు.

ఆర్యవైశ్య సత్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఘన సన్మానం..

అచ్చంపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో బీహార్ ఎమ్మెల్యేలతో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే బుధవారం మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ ఆర్యవైశ్య సత్రానికి 17 మంది బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేరుకున్నారు. సత్రంలో ఎమ్మెల్యేలకు అల్పాహారం విందును నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సత్రం డైరెక్టర్లు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో పాటు బీహార్ ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యులు శ్రీశైలంలో ఇలాంటి సత్రం ఏర్పాటు చేసిన ఉచిత భోజన వసతి, సౌకర్యాలను కల్పించి భక్తులకు సహకరిస్తున్న ఆర్యవైశ్యులను అభినందించారు. సత్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు ప్రతిమ కలిగిన షీల్డ్‌ను అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మల్లిఖార్జున సత్రం ఉపాధ్యక్షులు విసనకర్రల చంద్రకుమార్, వంగూరు, వెల్దండ, అచ్చంపేట మండలాల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, ఆకుతోట లక్ష్మినారాయణ, సత్రం డైరెక్టర్లు పోలిశెట్టి చిదంబరం, మిడిదొడ్డి చంద్రశేఖర్‌లు ఉన్నారు.

బీహార్ ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

ఎమ్మెల్యేకు ప్రతిమతో కూడిన షీల్డ్‌ను బహుకరిస్తున్న ఆర్యవైశ్య మహాసభ వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్

భూత్పూర్ ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..!!

-ప్రిన్సిపాల్,హెచ్ఎం,ఉపాధ్యాయులుగా అలరించిన విద్యార్థిని విద్యార్థులు..

భూత్పూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థిని విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు హెచ్ఎం,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా తమ వంతు పాత్రను పోషించి చక్కగా అభినయించడమే కాకుండా పాఠాలు బోధించారు. పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య,ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరి ఉపాధ్యాయులుగా అభినయించిన విద్యార్థుల్ని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచే సత్ప్రవర్తన కల్గిన విద్యార్థులు జీవితంలో రాణిస్తారని, సదాచార లక్షణాలను అలవరచుకుంటే భావి జీవితంలో అనుకున్న లక్ష్యాల్ని సాధిస్తారన్నారు. విద్యార్థిని,విద్యార్థులు స్వపరిపాలన సందర్భంగా తమ ప్రిన్సిపాల్,హెచ్ఎం,ఉపాధ్యాయలు,వ్యాయామఉపాధ్యాయులు,ఆంగ్ల,తెలుగు,హింది, సైన్స్,సోషల్ సబ్జెక్టులలో చాలా చక్కగా బోధించి అందరి మన్నల్ని పొందారన్నారు. చాలా చక్కగా తమ పాత్రలు పోషించిన చిన్నారులు అభినంద నీయులని అన్నారు. ప్రిన్సిపాల్‌గా ఏడో తరగతి చదివే అనుప తేజ,హెచ్ఎంగా ఐదో తరగతి చదివే పి అవంతి చాలా చక్కగా అభినయించగా,ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా నాల్గో తరగతి చదివే కాకిరెడ్డి రాధిక,లెక్కల టీచర్‌గా ఐదో తరగతి చదివే గొడుగు సంజీవ,తెలుగు టీచర్‌గా ఐదో తరగతి చదివే చీపుర్ల కార్తీక,మరో తెలుగు టీచర్‌గా నాల్గో తరగతి చదివే గొడుగు ప్రవళిక,మరో ఆంగ్ల టీచర్‌గా మూడో తరగతి చదివే చీపుర్ల హర్షిక,పీఈటీలు ఐదో తరగతి చదివే చీపుర్ల ప్రణీత్‌కుమార్,మూడో తరగతి చదివే సుంకరోళ్ల అచ్యుత్,అటెంటర్లుగా కొర్ర వరుణ్,సీకొండ్ర మనిష్‌లు చాలా చక్కగా అభినయించారు.

ఠాగూర్ స్కూల్‌లో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య

స్వపరి పాలన దినోత్సవం నిర్వహించిన భూత్పూర్ ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు

కెటిదొడ్డి, గువ్వలదిన్నె గ్రామానికి స్పెషల్ ఆఫీసర్:ఏఈ లక్ష్మినారాయణ

కెటిదొడ్డి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి గ్రామానికి నూతన స్పెషల్ ఆఫీసర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఇరిగేషన్ శాఖ ఏఈ లక్ష్మినారాయణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో కెటిదొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కెటిదొడ్డి గ్రామసభలో డోజర్‌తో రైతు వేదిక నుంచి రోడ్డు వరకు పైన ఉన్న మట్టి తీయుటకు,ఊర్లో కరెంటుస్తంభాలకు బల్బులు వేయుట, రోడ్డుకు ఇరు వైపులా చెట్లు నాటుట,సౌడ్‌క్యాంపులో కొన్ని ఇండ్లకు నీళ్లు రాకపోవడంతో అక్కడ కుళాయిలు రిపేరు చేయుట, కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనుల కొరకు గ్రామసభ తీర్మాణం చేయడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ ఆయా వార్డుల్లో పర్యటించి డ్రైనేజీలో మురికినీరు నిల్వ ఉంచకుండా ఉండే విదంగా చూసుకునే బాధ్యత పంచాయతీ కార్మికులదే అన్నారు. అలాగే కర్రెమ్మ దేవాలయం వెనకాల ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించి వాటికి అవసరమైన సామాగ్రిని వెంటనే తెప్పించి రెండు, మూడు రోజుల్లో మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శికి చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. విష్ణుచిత్తుడు, కె. తిరుపతి, గువ్వలదిన్నె సిద్ధన్‌గౌడ్, జంగిలప్ప, రామకృష్ణ, మైబు, వీరన్న, వీరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న, బేగ్, పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

డైనేజీలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ చైర్ పర్సన్ పాగాకు సుఖేషిని విశ్వేశ్వర్

కొత్తకోట,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఉషోదయ స్కూల్ ఏరియాలో బైపాస్ వద్ద నూతనంగా నిర్మించిన తాపీ కార్మిక సంఘం భవనం ఆవరణలో అన్ని రంగాల అసంఘటిత లేబర్ కార్డు గల కార్మికులకు లేబర్ డిపార్మెంట్ తరపున ఈ నెల 9న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్,వనపర్తి జిల్లా లేబర్ డిఫార్మెంట్ కో ఆర్డినేటర్ ప్రశాంత్ లు తెలిపారు. అన్ని రకాల టెస్టులకు సంబంధించి ఇన్స్ట్రుమెంట్స్ పరికరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలను ఉచితంగా చేసి అందజేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని లేబర్ కార్డు గల తాపీ కార్మికులతో పాటు ప్రైవేటు కరెంటు పని చేసే కార్మికులు పాల్గొని ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విషయం పై ప్రస్తుత తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు దుప్పటి శీనును సంప్రదించి....ఉచిత వైద్య శిబిరం సమాచారం అందిచామని వనపర్తి జిల్లా లేబర్ డిపార్మెంట్ కో ఆర్డినేటర్ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజీ మైనోద్దిన్,తాపీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

ఖాజా కుతుబుద్దీన్ అకాల మరణం అత్యంత బాధాకరం..

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వనపర్తి జిల్లా కార్యదర్శి జేఎమ్ మిషేక్

వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సేవలకు ఖాజా కుతుబుద్దీన్ మరణం తీరిన లోటు

కొత్తకోట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ ఖాజ్ కుతుబుద్దీన్ రిటైర్డ్ తహసిల్దార్ మరణం తీరనిలోటని . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వనపర్తి జిల్లా చైర్మన్ గా ఉంటూ ఎనలేని సేవలు అందించిన ఖాజా కుతుబుద్దీన్ సేవలు మరువలేనివని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి జేఎమ్ మిషేక్ అన్నారు . సామాజిక సేవలో విశ్రాంతి సమయంలో కూడా వయసుతో నిమిత్తం లేకుండా అందరితో మంచిగా మాట్లాడుతూ , అందర్నీ కలుపుకుంటూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యాలను , సామాజిక సేవలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ ద్వారా ముందుకు తీసుకో వెళుతూ అందరి చేత ప్రశంసలు పొందారని గుర్తు చేశారు . వారు మనముందు లేకపోవడం చాలా బాధాకరం . సామాజిక సేవలో వారు చురుకుగా పనిచేశారు . వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలిపారు .

అధ్యక్షుడితో కలిసి పని చేసిన మిషేక్

ఆలయం వద్ద మురుగునీరు రాకుండా ఏర్పాట్లు ..

గోపాలపేట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:పేరు ప్రఖ్యాతలు కాంచన శ్రీ కోదండ రామస్వామి ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయని ఈనెల మూడున ప్రభాతవార్త పత్రికలో రాములోరికి దారేదని వచ్చిన కథనానికి స్పందించిన మండల పరిషత్ అధికారులు పనులు వేగవంతంగా సాగించారు రాములవారి ఆలయం వెనకాల ముళ్ళ చెట్లు వింత పదార్థాలు అద్వానంగా మారిందని అంతేకాకుండా ఆలయం ప్రక్కనే కొంతమంది ఇండ్లవారు మురుగునీరు వదలడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో మురుగు నీరుపారి కంపు కొడుతున్నాయి ముఖ్యంగా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు పూజల్లో భక్తులు ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేయలేకపోతున్నారు తప్పని పరిస్థితుల్లో భక్తుల బురద నీటిలోనే నడుస్తూ ఇబ్బందులకు గురువుతున్నారు స్పందించిన ఎంపీడీవో హుస్సేన్ అప్ప మండల పరిషత్ బృందం పనులు చేపట్టారు . అలయం వెనకాల ఉన్న ముళ్ళ చెట్లు పెంటలు వ్యర్థి పదార్థిలు వంటివి తొలగించారు ఆలయం పక్కనే మురుగునీరు పడుతుంతని ఈ నీరు ఇక్కడికి వస్తె చర్యలు తప్పవని ఇడ్లవారికి హెచ్చరించారు. ఇకనుంచి ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుతామని మండల పరిషత్ బృందం తెలిపింది .

జామా మసీదు కార్యదర్శిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి...

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మహమూద్. అబ్జలుద్ది నీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు చేశారు. త్వరగా కోలుకోవాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్‌గౌడ్,వాకిటి.శ్రీధర్,నందిమల్ల.అశోక్ నీల స్వామి,సయ్యద్,జమేల్,జోహెబ్,చిట్యాల.రాము,మంద.రాము, పాషా,రాజోలి.నిరంజన్,రమేష్ ఉన్నారు.

నూతన ఎస్ఐ శివకుమార్‌కు ఘన సన్మానం

పెద్దమందడి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : పెద్దమందడి మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శివకుమార్ ను ఎంపీపీ రఘుప్రసాద్,కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి.శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోలీసు శాఖ వారి సేవలు ప్రజలకు శాంతి భద్రతలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు మా వంతుగా పోలీసు శాఖ వారికిసహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్,స్కూల్ చైర్మన్ రవి,కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉండవల్లి మండలం ఎస్సైగా శ్రీనివాసులు..

అలంపూర్ ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఉండవల్లి మండలం నూతన ఎస్సైగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలోనూ శాంతినగర్ పోలీస్ కార్యలయంలో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బాలరాజు బల్మూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మండల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదారుల సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిక్షించాడానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎంపిటీసీలకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

భూత్పూర్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:15వ ఆర్థిక సంఘం 2023-24 ఆర్థిక సంవత్సరపు నిధులకు సంబంధించి రు.16లక్షల 3 వేల నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎంపిటీసీలకు బుధవారం భూత్పూర్ ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి నరేష్‌గౌడ్, ఎంపిడీఓ మున్ని తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల ఎస్సైగా లెనిన్

ఉప్పునుంతల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : ఉప్పునుంతల ఎస్సైగా లెనిన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్సైగా పని చేసిన గురుస్వామి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో జడ్చర్ల నియోజకవర్గం ఉరుకొండలో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఉప్పునుంతల ఎస్సైగా లెనిన్ బాధ్యతలు స్వీకరించడంతో పోలీసులు, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం..

గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మణ్‌సింగ్

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని గ్రామ ప్రత్యేక అధికారి ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బండర్‌పల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్య వంతులుగా జీవిస్తారని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అంతకు ముందు గ్రామంలోని పురవీధులలోని చెత్తను ఊడ్చారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరసింహులు, మాజీ సర్పంచ్ మొగిలన్న, జంగం రవి, నారాయణ, తిరుపతయ్య, న

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంప్రదాయ వృత్తులకు చెందిన కుల వృత్తులు, కళాకారులు మరియు హస్త కళాకారులు విశ్వకర్మ, దోభి, నాయిని బ్రాహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి, మొచి మొదలకు చేతి వృత్తుల వారు మరియు కళాకారులక పరికరాల కోసం సహకారాన్ని

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ వృత్తులపై జీవిస్తున్న వారికి పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా అర్హులైన వారికి సర్టిఫికెట్, ఐడీ కార్డుతో పాటు పారిశ్రామిక పనిముట్లు కొనుగోలు కొరకు రూ.15వేలఆర్థిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. 5శాతం వడ్డీకే రూ.3లక్షల ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంట్ లోను 2 విడతలుగా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ లావాదేవీలపై ప్రతి నెల 100 ట్రాన్స్ సెక్షన్‌కు ఒక రూపాయి చొప్పున ఇన్‌సెంటివ్ లభిస్తుందన్నారు.పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అవగాహన కోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 19న వివిధ కులాల చేతి కుల వృత్తుదారులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్మెస్ యం.ఈ.శ్రీనివాసరావు, జి.యం. ఇండస్ట్రీస్ రవికిరణ్, జెడ్పీ సీఈఓ ఊష, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌జీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

■ ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు ■ ఉప్పునుంతల స్పెషలాఫీసర్‌గా ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరణ

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

ఉప్పునుంతల,ఫిబ్రవరి07 ప్రభాతవార్త: సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ లక్ష్మణ్‌రావును ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజారత్నంలు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానికులు శేఖర్‌గౌడ్, చింతగాళ శ్రీను, భాస్కర్, పాతుకుల రాంచంద్రయ్య పాల్గొన్నారు. అదేవిధంగా సదగోడులో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిని ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు సూచించారు. పారిశుద్ధ్య వారోత్సవాలను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు విజయవంతం చేయాలని లక్ష్మణ్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు చీపుర్లు పట్టారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భాగస్వాములై విజయవంతం చేయాలని ప్రత్యేక అధికారులు, ప్రజలకు స్థానిక ప్రజా ప్రతినిధులకు, యువజన సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, సదగోడు ఎంపిటిసి కవిత తిరుపతిరెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, మండల

చీపురు పట్టిన ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజారత్నం, వెంకటేష్ అన్ని గ్రామాల పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఇటిక్యాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపము గద్వాల వెళ్లే మార్గంలో గల నంది గోశాల సమీపంలో మంగళ వారము రాత్రి 11 గంటల సమయంలో రోడ్డున నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనండంతో మల్దకల్ మండలం కుర్తి రావుల్ చెరువు గ్రామానికి చెందిన సందుల వెంకటేష్ (26) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై వివరాలు మేరకు మల్దకల్ మండలం కుర్తి రావల్ గ్రామానికి చెందిన మృతుడు సందుల వెంకటేష్ మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై షాద్‌నగర్‌కు వెళ్లి తిరిగి సొంత గ్రామం కుర్తి రావల్ చెరువు గ్రామానికి వెళ్తుండగా మండళవారం రాత్రి 11 గంటల సమయంలో నంది గోశాల సమీపంలో లారీ ఎలాంటి పార్కింగ్ లైట్ వేయకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపడం వలన బైక్ పై ప్రయాణిస్తున్న వారికి కనిపించకపోవడంతో లారీని వెనుక నుంచి ఢీ కొట్టగా ఈ ప్రమాదంలో సందుల వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందారని మరో వ్యక్తికి గాయాలు తగిలాయని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టు అందజేత

ధరూర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మా అమ్మమ్మ తాతయ్యలు కీశే నైబాయి అనంతమ్మ వేమారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఇంతవరకు కొన్ని సామాజిక, వైద్య సేవలు మా కుటుంబం అందించడం జరిగింది. ఇటీవల కాలంటో హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్‌ను నెలకొల్పాము. ఇకపై ఈ సంస్థ పేరుతో సేవలు విద్యా రంగంలో కూడా కొనసాగింపు ఉంటుంది. ఈ సంవత్సరం మనజిల్లాలో మార్చినెలలో జరిగే పబ్లిక్ పరీక్షలు రాయబోవు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతీ ఒక్కరికి ఒక పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్ పౌచ్ మరియు ఒకపెన్ను అందజేస్తున్నాము. కావున మాకు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు ధన్యవాద ములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ పంపిణీ చేయడమైనది. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షులు రత్నసింహారెడ్డి, కోశాధికారి కృష్ణ వర్ధన్ రెడ్డి, జెనరల్ సెక్రటరీ భీమన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ కొంకతి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ మమత, ఎంఈఓ సురేష్, ధరూర్‌జిహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డిపాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇటిక్యాల నూతన ఎస్సైకి సన్మానం

ఇటిక్యాల ఫిబ్రవరి7 ప్రభాతవార్త: ఇటిక్యాల మండల నూతన ఎస్సైగా2 రోజుల క్రితం బాధ్యతలు చేపట్టగా బుధవారం మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు నూతన ఎస్సై వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి మరియు డిసిసి జనరల్ సెక్రటరీ జపాల్ రెడ్డి. కాంగ్రెస్ ముఖ్యనాయకులు కొప్పుల ప్రభాకర్‌రెడ్డి, అనంతరెడ్డి, సూర్య కాంత రెడ్డి, రామచంద్రరెడ్డి, ఉపసర్పంచ్‌శాంతన్న, అడ్వకేట్ యాకోబు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌ను తొలగించాలి

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: కోటకొండ గ్రామంలో సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్న కాళిదాసుని తొలగించాలని కోటకొండ కాంగ్రెస్ నాయకులు ఎడ్లరాజు ప్రభంజన్‌రావు, రాము, ఇమ్రాన్, రాజు, రవిలతో కలిసి కోటకొండ ఆపరేటర్‌గా పని చేస్తున్న కాళిదాసు రైతులకు సకాలంలో త్రీఫేస్ విద్యుత్ ఇవ్వడం లేదని దానివల్ల కోటకొండ బండ గుండా బంగారూర్, తిరుమలాపూర్ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న కాళిదాసుని వెంటనే తొలగించాలని ఏఈ సాయినాథ్‌కు వారు వినతి పత్రం ఇచ్చారు.

ఏఈకి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

త్యాగానికి ప్రతిరూపం రమాబాయి అంబేద్కర్

● అయిజ అఖిలపక్ష నాయకులు

అయిజ ఫిబ్రవరి7 ప్రభాతవార్త: త్యాగానికి ప్రతిరూపం రమాబాయి అంబేద్కర్ అని అయిజ మున్సిపాలిటీ అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రమాబాయి 126వ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రమాబాయి 1898 ఫిబ్రవరి 7న తండ్రి బికుదోత్తే తల్లి రుక్మిణి దంపతులకు చిన్న కుమార్తెగా జన్మించింది. రమాబాయికి అంబేద్కర్‌తో బాల్యంలోనే వివాహం జరిగింది. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల భార్యగా, జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించింది. అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగిన ఆయన ఉన్నతిలో భాగస్వామి కాలేకపోయింది. చివరకు కష్టాల కడలిలోనే జీవితాన్ని గడిపింది. భర్త ఉన్నత విద్యకు ఆమె ఎంతో ఆసరాగా నిలిచింది. అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం పోరాడుతున్నప్పుడు ఆయనకు అండగా నిలిచింది. త్యాగానికి ప్రతిరూపం అమ్మ తనానికి నిలువెత్తు నిదర్శనంగా రమాబాయి నిలిచింది. కళ్లముందు పుట్టిన ప్రతి కుమారుడు చనిపోతున్న చెక్కుచెదరని ఆమె మహిళలోకానికి స్ఫూర్తిదాయకం, ప్రతి కుటుంబం కూడా వ్యక్తిగత జీవితంతో పాటు మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి. అప్పుడే ఆదర్శవంతులకు అర్థం. అంబేద్కర్ కొడుగు చనిపోయినప్పుడు ఆయన చేతిలో చిల్లిగవ్వలేదు. ఆ పరిస్థితిని చూస్తు తన కొంగుని చింపి కొడుకు శవం మీద తమ కుటుంబ పరిస్థితి ఎదుటి వారికి చూపించకుండా జాగ్రత్త పడిన గొప్ప మాతృమూర్తి మే 27

1935వ సంవత్సరం తన 37వ ఏట అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ క్రమంలో 30వ తేది మే 2018 మహారాష్ట్రలోని పూణేలో రమాబాయి అంబేద్కర్ విగ్రహాన్ని భారత రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఆవిష్కరించి స్మరించుకోవడం జరిగింది. అంతేకాకుండా ఆమె జీవితాన్ని విద్యార్థులకు ఒక పాఠ్యాంశంగా బోధించాలి. రమాబాయి జయంతిని ప్రత్యేకరోజుగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం కమిటీ నాయకులు దండోరా సీనియర్ నాయకుడు ఆంజనేయులు, పౌరహక్కుల నేత విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా బెడ బుడగ జంగం నాయకులు, మారెప్ప, కృష్ణయ్య, రాజు, డా.రాజు, బిఆర్ఎస్ నాయకులుఅంజి, లెనిన్, అడ్వకేట్ కార్గిల్, పస్రాద్ పాల్గొన్నారు.

అమరచింత సమస్యల పరిష్కారానికి పోరాడుదాం: సిపిఐ

అమరచింత ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: అమరచింత మున్సిపాలిటీలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపునిచ్చారు. సిపిఐ అమరచింత మున్సిపాలిటీ స్థాయి సమావేశం బుధవారం అంబేద్కర్ భవన్లో జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. పలు వార్డుల్లో మురుగు కాలువలు, సిమెంట్ రోడ్డు, మరుగుదొడ్లు, విద్యుత్తు లైన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు తదితర సమస్యలను గుర్తించటం సంతోషకరమన్నారు. ప్రజలను సమీకరించి పరిష్కారానికి పోరాటం చేయాలన్నారు. నరేంద్ర మోడీ పేదల కడుపులు కొట్టి వారి కష్టాన్ని సంపన్నులకు దోచి పెడుతున్నారని, ప్రజలకు వివరించి పోరాటానికి సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 16వ తేదీన కేంత్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె జరుగుతోందని, రైతు కూలీ కార్మిక కర్షక నిరుద్యోగ మహిళ యువత ను భాగస్వాములను చేసి విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 21, 22 తేదీలలో కొంకలోని

పల్లిలో మక్తల్ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని అందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, సిపిఐ అమరచింత పట్టణ కమిటీ సభ్యులు శ్యాంసుందర్ కుమార్ గీతమ్మ రవీందర్ ఇజ్రాయిల్ సౌలు కథలప్ప, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

బిజినేపల్లి,ఫిబ్రవరి7 ప్రభాతవార్త: వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ప్రవేశానికి శనివారం నిర్వహించబోయే ఎంపిక పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని ప్రిన్సిపల్ పి. భాస్కర్‌కుమార్ సూచించారు. పరీక్ష నిర్వహణ సెంటర్లకు సంబంధించి సూపరింటెండెంట్‌లు కేంద్ర పరిశీలకుల శిక్షణా కార్యక్రమం బుధవారం వట్టెం నవోదయ విద్యాలయంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రవేశ పరీక్ష ఇంఛార్జి వి. భాస్కరాచారి ప్రారంభోపన్యాసం చేశారు. 9,11 తరగతుల్లో ఖాళీ సీట్ల కొరకు సిబిఎస్ఇ ఆధ్వర్యంలోఉమ్మడి జిల్లా నుండి హాజరయ్యే విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షను నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, నవోదయ పాఠశాలలో మొత్తం 13 సెంటర్లలో నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష నిర్వహణజాగ్రత్తల వివరించారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3745 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్ష నిర్వహణలో భాగమయ్యే అధికారులంతా అత్యంత జాగ్రత్త వహిస్తూ అప్రమత్తంగా ఉండి, పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక నవోదయ ప్రవేశ పరీక్షలను ప్రతిఏటా ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతగా నిర్వహిస్తున్న



ప్రవేశ పరీక్షకు సంబంధించి సలహాలు, సూచనలు ఇస్తున్న అధికారులు

జిల్లా విద్యాశాఖను అభినందించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశానివ్వకూడదని అన్నారు. అనంతరం వివిధ కేంద్రాల నాన్ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను అందించారు. 9వ తరగతి ప్రవేశానికి బాలురు 1023, బాలికలు 681 దరఖాస్తు చేసుకున్నారని మొత్తం 1704 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. 11వ తరగతి ప్రవేశానికి బాలురు 997, బాలికలు 1044 మొత్తం దరఖాస్తులు చేసుకున్న వారు 2041 ప్రవేశ పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన

బిజినేపల్లి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: మంగనూరు, పాలెం, బిజినేపల్లి గ్రామాల్లో జిల్లా వైద్యారోగ్యశాఖ ద్వారా ఈనెల 12 నుంచి 19 వరకు ప్రత్యేకంగా జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు చేతిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, నివారణ చర్యలపై వైద్యాధికారి డా. బి.శ్రీకాంత్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎంపిడిఓ కృష్ణయ్య విద్యార్థులకు పారిశుద్ధ్యంపై వివరించారు. ఆరోగ్య విస్తీర్ణాధికారి శ్రీధర్ నేటి సమాజంలో విద్యార్థుల ఆరోగ్యం అభివృద్ధి పరచుటకు తగు సూచనలు చేశారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని పాటిస్తూ పరిసరాల శుభ్రత పాటించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేత శుభ్రతల పాటింపులపై వివరించారు. ప్రతి విద్యార్థి నిత్యం శుద్ధమైన నీరు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తిరుపతయ్య, డిప్యూటి సర్పంచ్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం. తిరుపతయ్య, నాగేశ్వర్‌రెడ్డి, ఆరోగ్య కార్య

పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కర్తలు పి. పద్మ, గజవర్ధనమ్మ, టి. యాదగిరి, గోవర్ధన్, ఉపాధ్యాయులు ఫణికుమార్, రామన్‌గౌడ్, ప్రసాద్, రాజేందర్ పంచాయతీ కార్యదర్శి విమల, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కామారెడ్డిలో అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు, రైతులు

వంగూరు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఫాంఫాండ్ ఫిషరి యూనిట్లను టబ్బు ఫాండ్ చేపల పెంపకంపై వంగూరు మండలానికి చెందిన రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. నీటి వసతి కలిగిన రైతులను తీసుకెళ్లి అక్కడ చేపల పెంపకం నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఏడీ లక్ష్మప్ప, ఏఓ తనూజరాజ్, డీపీఎం లక్ష్మయ్య, ఎపీఎం చంద్రయ్య, సీసీలు మల్లేష్, రామస్వామి, ఏఈఓ ప్రేమ్‌కుమార్, మండల రైతులు తదితరులు ఉన్నారు.

గ్రామాలలో ప్రత్యేక వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించాలి

వీపనగండ్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మండలంలోని ఏడవ తేదీ నుండి 14వ తేదీ వరకు పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించాలని ఎంపీడీవో కథలప్ప తహసిల్దార్ వరలక్ష్మి ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులను మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులను కోరారు. అయితే కలెక్టర్ ఆదేశాను సారం గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించి పారిశుధ్య కార్యక్రమం త్రాగునీటి సమస్య గ్రామాలలో తలెత్తకుండా చూడాలని ఆదేశించడం జరిగిందని అందులో భాగంగానే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామాలలో సమస్యల పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. వీపనగలను నిర్వహించిన గ్రామసభ సందర్భంగా గ్రామంలోని ఎంపిటిసి గుండ్ల భాస్కర్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ అంగన్వాడి ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

భూత్పూర్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

భూత్పూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ బుధవారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమిస్తాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త శ్రీనివాస్ కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలోను, భూత్పూర్ పట్టణ పదో వార్డుకు చెందిన మున్సిపల్ ఉద్యోగి గడ్డం కృష్ణయ్య మనవడు, గడ్డం అరవింద్ కుమారుడు మోక్షిత్ జన్మదిన వేడుకలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, బోరింగ్ నర్సింములు, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, శ్రీశైలం, బజార్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు హాజరైన లిక్కి నవీన్‌గౌడ్.. అరవింద్ కుమారుడు మోక్షిత్ జన్మదిన వేడుకలకు భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ హాజరై చిన్నారి మోక్షిత్‌ను ఆశీర్వదించారు.

గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తాం

అప్పాయిపల్లిలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

లింగాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : గ్రామంలోని సమస్యలను గుర్తించి సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని గ్రామ ప్రత్యేక అధికారి నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. గ్రామంలోని ప్రతి కాలనీలో తిరుగుతూ పారిశుద్ధ్య మంచినీటి, ఇతర సమస్యలను గుర్తించారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కాశీనాథం, ఎఈఓ మానస తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి కోర్సు మెటిరీయల్స్ పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జి కోర్సు మెటిరీయల్స్‌ను జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కే.ఎస్. రవి కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలన్నారు. పరీక్షలు సమీపిస్తుండటంతో ఏకాగ్రతగా చదివి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జి కోర్సు మెటిరీయల్స్‌ను పంపిణీ చేసినందుకు కే.ఎస్.రవికుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపక బృందం ఉన్నారు.

వెల్దండ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్‌రెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి07 ప్రభాతవార : వెల్దండ పోలీస్ సర్కిల్ వలయాది. కారిగా డోకూర్ విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం స్థానిక సీఐ కార్యాలయంలోబాధ్యతలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి బదీలపై వెల్దండ మండలానికి విచ్చేశారు. వెల్దండలో ఇంతకు ముందు పనిచేసిన సోమ నర్సయ్య బదిలీపై కోస్గి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవ సరమని, సర్కిల్ పరిధిలో అసాంఘీక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

మంత్రిని కొండా సురేఖను కలిసిన జోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు

అలంపూర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనుజోగులాంబ ఆలయఈఓ పురేంద్ర కుమార్, చైర్మన్ చిన్నకుర్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం కలిశారు. ఈ మేరకు శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రిని ఆలయ అధికారులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర ఆత్మ గౌరవ సభ గోడపత్రిక విడుదల

గోపాలపేట,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: వడ్డెర ఆత్మగౌరవ సభ గోడపత్రికను బుధవారం గోపాలపేట మండల కేంద్రంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు పసుపుల గోపాల్ అధ్యక్షతన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో వడ్డెర ఆత్మ గౌరవ సభ ఉంటుందని ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో ఉన్న వడ్డెర సంఘం నాయకులు తమ హక్కుల కోసం పోరాడేందుకు సిద్ధం కావాలని తెలిపారు.ప్రతి గ్రామం నుంచి వడ్డెరలు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర నాయకులు కతాల్,దాసరి భీమయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టువేత

కెటిదొడ్డి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: మండల పరిధిలోని బుధవారం తెల్లవారుజామున 5 గం.ల సమయంలో కొండాపురం గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సర్జాపురం గ్రామం నుండి కొండాపురం గ్రామానికి ట్రాక్టర్ ఇసుక లోడ్‌తో వస్తుండగా మార్గ మధ్యలో పట్టుకుని విచారించగా ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలు, ఇసుక అనుమతి పత్రాలు లేనందున కెటిదొడ్డి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ట్రాక్టర్, డ్రైవర్ అయ్యప్ప గ్రామం సర్జాపురంపై కేసు నమోదు చేయనైనదని ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపారు. కార్యక్రమంలో కెటిదొడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయానికి ప్రింటింగ్ మిషన్ వితరణ

లింగాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : రెవెన్యూ కార్యాలయ అవసరాల కోసం దాతల ముందుకు వచ్చి ప్రింటింగ్ మిషన్ వితరణ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. బుధవారం మండలంలోని శాయిన్‌పేట గ్రామానికి చెందిన సుభాష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నాగిరెడ్డి, పాపిరెడ్డి, రూ. 30 వేల విలువ చేసే ప్రింటింగ్ మిషన్‌ను తహసిల్దార్‌కు రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు. కార్యాలయం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మండలలోని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలనికోరారు.కార్యక్రమంలో ఎంఆర్ఐ సీత రాంనాయక్,సీనియర్‌అసిస్టెంట్‌తిరుపతమ్మ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రారంభమైన పారిశుద్ధ్య ప్రత్యేక పనులు

ఇటిక్యాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం నుండి 15వ తేదీ వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రవనాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా బుధవారం నుండి మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు రోడ్లను శుభ్రచేసి పిచ్చి మొక్కలను తొలగించారు. వేములలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ రాఘవ, కోదండాపురంలో ప్రత్యేక అధికారి ఎంపిఓ భాస్కర్ యాదవ్, గార్లపాడులో ప్రత్యేక అధికారి పంచాయతీరాజ్ పాండురంగారావు గ్రామా లను పర్యవేక్షించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామసభ నిర్వహించిన ప్రత్యేక అధికారులు

రేవల్లి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: మండలంలో గ్రామాలకు నియమింపబడ్డ ప్రత్యేక అధికారులు బుధవారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు.మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి భవాని గ్రామసభ నిర్వహించి గ్రామంలో గల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 7వ తారీకు నుండి 14వ తారీకు వరకు పరిశుద్ధ వారోత్సవాల్లో భాగంగా రోడ్లు మురికి కాలువలు శుభ్రత మరియు నీటి నిలువ లేకుండా చూడడం రక్షిత త్రాగునీరు పంపిణీ దోమల నివారణ ఇంకుడుగుంతల నిర్వహణగ్రామాలలో అత్యున్నత స్థాయిపారిశుధ్య నిర్వహణ చేపడతామని దీనికి గ్రామస్తులందరూ సహకరించాలని వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణ గ్రామ నాయకులు, యువకులు ప్రజలు,ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని సన్మానించిన నాయకులు

రేవల్లి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: మండల కేంద్రానికి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన తిరుపతిరెడ్డికి బుధవవారం బండరాయిపాకుల గ్రామస్తులు నాయకులు శాలువాతో సన్మానించి పలు అంశాలు గురించి చర్చించారు.జలగం నారాయణ పూర్ణకంఠశివమిద్దె చిన్న రాములు శివయ్య స్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు సక్రమంగా ఉండాలి : కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి7 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయ్‌లెట్స్, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాల్లో జిల్లా సంక్షేమ శాఖ, సీడీపీఓ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి టీచర్లు, సూపర్‌వైజర్లతో అధికారులు ప్రతి వారం రివ్యూ నిర్వహించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 7 నుండి 14 వ తేది వరకు అన్ని గ్రామపంచాయితీ లో నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రత, సందర్శన ఉండేవిధంగా ఒకరోజు కార్యక్రమం నిర్వహించాలనిసూచించారు.తాగునీరు, మరుగుదొడ్లు, ఎత్తుబరువు కొలిచే పరికరాలు,ఆట వస్తువులు వంటిసౌకార్యాలు ఎక్కడ తక్కువ ఉన్నాయో తెలుసుకుని నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అంగన్‌వాడీల్లో స్యామ్, మ్యామ్ పిల్లలకు బాలామృతం అందుతుంది లేదా అని ఆరా తీశారు.పిల్లలకు ఇచ్చే గుడ్లు నాణ్యతగా ఉండాలని లేదంటే అంగన్‌వాడీలు వాటిని అక్కడ తిరిగి పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు లేని గుడ్లను తీసుకోరాదని, ఒకవేళ నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తే ఏజెన్సీలకు బిల్లులు ఆపాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి ఆరోగ్యలక్ష్మి మానిటరింగ్ కమిటీసమావేశాన్ని ప్రతి వారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై

లింగాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: లింగాల మండల ఎస్సైగా జగన్‌మోహన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలంలో విధులు నిర్వహించి బదిలీపై లింగాల మండల పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై శ్రీనివాస్ బదిలీపై వనపర్తి జిల్లాకు విఆర్‌గా వెళ్లారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఛలో పీయూ ఉద్రిక్తం

- ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన - ప్రధాన రహదారిపై ఆందోళన

- యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి7, ప్రభాతవార్తః యూనివర్సిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన పాలమూరు యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆధ్వర్యంలో సంఘం నాయకులు, విద్యార్థులు వందలాదిగా యూనివర్సిటీ తరలివచ్చారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. యూనివర్సిటీ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, కోర్సుల వారీగా సెమిస్టర్ ఫీజులను తగ్గించాలని, సరైన వసతులు లేని డిగ్రీ, పీజీ కళాశాలల అనుమతులను రద్దు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రయోగ శాలలను బలోపేతం చేయాలని, ఏటా అడ్మిషన్ పేరుతో వసూలు చేస్తున్న ఫీజులను రద్దు చేయాలని, యూనివర్సిటీపరిధిలోని అన్నికళాశాలల్లోని హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్‌లో సదుపాయాలు మెరుగుపరిచి అంబులెన్స్ సౌకర్యాన్ని 24గంటలు కల్పించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. వీసీని ఘోరావ్ చేశారు. వీ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో

యూనివర్సిటీ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

విభాగ్ సంఘటన మంత్రి విభాగ్ నరేంద్ర, జిల్లా కన్వీనర్ సతీష్‌కుమార్, జగదీష్, సురేష్, నరేష్, హరీష్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, మనీ,మానస, సాయి, శివ అరవింద్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలిః వీసీ

హాస్టళ్లలో కాలేజీల్లో మౌలిక వసతులు లేవని లేడీస్ హాస్టల్ ఓపెన్ చేయలేదని అనడం సరికాదని వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. టెండర్ తీసుకున్న వారు అలసత్వం ప్రదర్శిస్తే బిల్లులు ఆపి నోటీసులు ఇస్తున్నామన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా విద్యార్థులు ఇలా ధర్నా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వీసీతోపాటు ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న ఝాన్సీ

వీసీ ఘోరావ్ చేసిన ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

గ్రామాల సమస్యలపై ప్రజలతో ఎమ్మెల్యే చిట్‌చాట్

మోదంపల్లి, చిన్నరేవల్లి, తిరుమలగిరి గ్రామాలలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పర్యటన

బాలానగర్,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: తమ ప్రభుత్వం గ్రామాలలో అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ పంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ మండల పరిధిలోని మోదంపల్లి, చిన్నరేవల్లి, తిరుమలగిరి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా గ్రామాల ప్రజలను, కార్యకర్తలను కలిసి గ్రామాలలో నెలకొన్న వివిధ రకాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలానగర్ నుండి చిన్నరేవల్లి గ్రామం వరకు డబుల్ బిటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని, అలాగే గ్రామాల మధ్య లింకు రోడ్ల నిర్మాణానికి, సిసి రోడ్లు,తిరుమలగిరి నుంచి కిచ్చనాయక్ తండా, దేగవత్ తండాకు వెళ్లేరోడ్డు మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే తిరుమలగిరి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను కూడా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిరమణారెడ్డి,ఉమ్మడి తిరుమలగిరిగ్రామఎంపిటిసి వెంకట్‌రామ్

ప్రజలతో చిట్‌చాట్ చేస్తున్న ఎమ్మెల్యే

నాయక్,జిల్లా యువజనకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నేనావత్ మోహన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మాజీసర్పంచ్ హనుమంతునాయక్, రాంజీనాయక్, మాజీ డిప్యూటి సర్పంచ్ శేఖర్, రవినాయక్, తిరుమలయ్య, వీరేందర్, శ్రీనాథ్, బద్రు పెద్ద ఎత్తున గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ సేవలపై విద్యార్థినిలకు అవగాహన

ఇటిక్యాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: విద్యార్థులు మొబైల్ వినియోగం, గుడ్ టచ్, చదువు ప్రాముఖ్యత పై ఎర్రవల్లి లోని కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు భరోసా సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మురకు బరోసా సిబ్బంది ఎర్రవల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు బరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, అత్యవసర సమయంలో వినియోగించుకోవాల్సిన డయల్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, భరోసా సెంటర్ మొబైల్ 6303923257 ప్రాముఖ్యత గురించి, బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఉద్దేశించి బరోసా కో ఆర్డినేటర్ శివాని మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ చేసినట్లు అయితే వెంటనే తల్లి తండ్రులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులు ఇంట, బయట ఎలాంటి లైంగిక వేదింపులకు గురైనా వెంటనే బరోసా సెంటర్ మొబైల్ 6303923257కు తెలియాజేయాలని వివరిస్తూ అదేవిధంగా పొక్సొ యాక్ట్ గురించి వివరించారు. అంతేకాక విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివరించారు. వీలైనంత వరకు స్కూల్ దశలో మోబైల్ లకు దూరంగా వుండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో మోబైల్‌ను వినియోగించాల్సి వస్తే సైబర్ నేరాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తేలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ 100, చైల్డ్ హెల్ప్ టైన్ 1098 వినియోగం గురించి తెలియజేశారు. మత్తు పదార్థాలకు బానిసలు కారాదని ఎవరైనా గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసువారికి తెలపాలని, బాల్య వివాహాలు చేయడం వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాల గురించి తెలియజేశారు. విద్యార్థినీలు వేదింపులకు గురైతే పోలీస్ షీటీం నెం 8712670312కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని, సమాచారం అందించిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతారనీ అన్నారు. బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంఛార్జి రత్నమాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ పై అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు

ఏ సమస్య ఉన్న క్యాంపు కార్యాలయానికి రండి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం భవానీ తండాలో నూతన పంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల కల గ్రామ పంచాయతీ నిర్మాణం అని ఆ కల త్వరలో సాకారం కాబోతుందని ఆయన చెప్పారు. అన్ని రకాల అభివృద్ధి పనులు చేయడానికి ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రలో కొలువై ఉందని ఆయన చెప్పారు. సమస్యలు ఏవి ఉన్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వచ్చి మీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపిడిఓ జ్యోతి.ఎంపిఓ నరెందర్‌రెడ్డి,ఎపిఎం మాధవి, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి, అమృత్‌నాయ్, మాసయ్య, రఘు, ధర్మానాయక్, లాలునాయక్, అంజమ్మ, బద్రినాయక్, వెంకటేష్, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేయాలి

ఇటిక్యాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న ఎంపి ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు కెకె రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండల కమిటిని ఎన్నుకోగా మండల పార్టీ ఉపాధ్యక్షుడూ ధర్మవరం గ్రామానికి చెందిన శివరాంరెడ్డి, ఇటిక్యాల ఉమమడి మండల బిజెవైఎం అధ్యక్షులుగా మహెంద్రనాయుడును, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కె. రాజును నియమించినట్లు వారికి జిల్లా ఉపాధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రం అందించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్మవరం గ్రామంలో అభియాన్ కార్యక్రమంలో కొంతమంది యువకులు బిజెపి పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. అంతేకాక భారత ప్రధాని నరెంద్రమోడీ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ప్రధాని చేసిన అభివృద్ధిపై గ్రామాలలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని ఆదేశించారు. దేశంలో బిజెపి పార్టీ 400ల ఎంపి సీట్లు గెలుపే లక్ష్యంగా పెట్టుకుందని ఆ దిశగా గ్రామాలలోని బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి పనులపై వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు హరి జనార్ధన్‌రెడ్డి, మహేష్, రమేష్, మన్యం, శివరాం పాల్గొన్నారు.

బిజెవైఎం అధ్యక్షులకు నియామక పత్రం అందజేసిన జిల్లా ఉపాధ్యక్షులు కెకె రెడ్డి

మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3.45 కోట్ల నిధులు మంజూరు

ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఎంపీపీ తమ్మలి రఘు ప్రసాద్

పెద్దమందడి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.3.45 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎంపీపీ తమ్మలి రఘు ప్రసాద్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్ లో విలేకర్ల సమావేశం లో రఘు ప్రసాద్ తో పాటు తాజా మాజీ సర్పంచులు పాల్గొన్నారు.మండలంలో సీసీ రోడ్ల అవసరాన్ని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆయన రూ.2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేశారని అదనంగా మరో రూ.85 లక్షలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.అలాగే రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తు వస్తుందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేయగా, ఫిబ్రవరి నెలలో మరో రెండు గ్యారెంటీలను అమలుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా అభివృద్ధే ధ్యేయంగా పని చేసి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లారని అన్నారు.విలేకర్ల సమావేశంలో మాజీ జడ్పీటిసి వెంకటస్వామి,మాజీ సర్పంచులు కుడుకుంట్ల వెంకటస్వామి,గట్లఖానాపురం ఎంపీటీసీ దామోదర్,సిద్దయ్య ,ముందరి తాండ మాజీ సర్పంచ్ జయంతి పెద్దమందడి మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులు,మండలకాంగ్రెస్‌నాయకులు,మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్,కొత్తకాపు రామకృష్ణారెడ్డి,విట్ట వెంకటేశ్వర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ బుచ్చన్న,సింగిల్‌విండో డైరెక్టర్ వాకిటి నరేష్ టైలర్‌రవి ఉన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రజల సహకారంతో ప్రభుత్వ నిబంధన మేరకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చిన్నచింతకుంట గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. గ్రామంలోని వివిధ పార్టీ నాయకులు, యువకులు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ ప్రత్యేక అధికారిని శాలువాతో సత్కరించారు.

విద్యార్థులకు చేతి సంచులు అందజేత

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : కేంద్ర పర్యావరణ అడవులు మరియు వాతావరణ మార్పుల శాఖ భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర జాతీయ హరిత దళం టీఎస్ ఎన్జీసి జిల్లా పాఠశాల విద్యా శాఖ సమన్వయంతో జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో జిల్లా స్థాయి ఒకరోజు జిల్లా స్థాయి వర్క్ షాప్ జరిగిందని జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ ఐ సుదర్శన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య సందేశకునిగా మేజర్ శివ కిరణ్ విచ్చేసి సుస్థిర జీవన విధానాలు అనే అంశం పై విస్తృతమైన అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్టు ఆఫీసర్ విచ్చేసి పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై మాటాడినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిత్యజీవితంలో ప్లాస్టిక్నుఎక్కువగా వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవి మన పరిసరాల్లోకి ప్రవేశించడం వల్ల గాలి నీరు నేల మొదలైనవి కలుషితము అవుతూ వాటి అవశేషాలు ఆహారపు గొలుసు ద్వారా జీవుల శరీరాల్లోకి ప్రవేశించి వాటి ద్వారా మానవుల శరీరాల్లోకి ప్రవేశించి హానికరమైన వ్యాధులు కాన్యల్రు కలుగుతున్నాయని చెప్పారు.ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత చేతి సంచులను ఉపయోగించాలని హితవు పలికారు.విద్యార్థులకు చేతి సంచులను అందజేయడం జరిగింది.మేజర్ శివ కిరణ్ అనేక పర్యావరణ అంశాలను ప్రాక్టికల్‌గా మరియుప్రయోగాత్మకంగా బోధించారు.మొక్కలు ఆక్సిజన్ను ఎలా విడుదల చేస్తాయో ప్రయోగాత్మకంగా వివరించారు.పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను చెబుతూ తడి చెత్త పొడి చెత్తను ఎలా వేరు చేయాలో తెలియజేశారు.ప్లాస్టిక్ నేలలోకి ఎలా విచ్ఛినం కాకుండా అది పరిసరాలను ఎలా కలుషితం చేస్తుందో వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ మెజీషియన్ పూర్ణచందర్ చేసిన మ్యాజిక్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టు కొన్నది.పూర్ణచంద్ర తన మ్యాజిక్ లో పర్యావరణ ప్రాముఖ్యతను,మొక్కల యొక్క ప్రాముఖ్యతను,చేతి సంచి యొక్కప్రాముఖ్యతను,వ్యర్థ పదార్థాలనుండి ఉపయోగకరమైన వస్తువులు ఎలా తయ